

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ప్రజల జీవన ప్రమాణాలు, జీవనోపాధి పెంపునకు చర్యలు
- సెర్ప్ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం

10

రైతుకు అండగా కూటమి ప్రభుత్వం
- మంత్రి నాదెండ్ల మనోహర్

9

# ఆలయాలకు మహర్దశ!

## సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

- దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలి
- అపచారాలకు చోటుండకూడదు
- బలవంతపు మత మార్పిడులు ఆగాలి
- దేవాలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదు
- భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం
- అర్చకుల వేతనం రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంపు
- ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేలు
- వేద విద్యార్థులకు రూ.3 వేల భృతి
- నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు
- పాలక మండళ్లలో మరో ఇద్దరికి అవకాశం
- దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు కమిటీ
- ఆలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం ఉండాలి

2 లో



## పేదరిక నిర్మూలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యం

- విజన్ డాక్యుమెంట్ -2047కు సీఎం చంద్రబాబు కసరత్తు
- నీతి ఆయోగ్ ప్రతినిధులతో భేటీ

2

## ఉత్తమ ఇంధన సామర్థ్య రాష్ట్రంగా ఏపీ

- సీఎం చంద్రబాబు వెల్లడి
- ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో భేటీ

- వివరాలు 4 లో..



## ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా చంద్రన్న

- సిద్ధమైన కార్యాచరణ
- త్వరలో కొలంబియా వర్శిటీ బృందం పర్యటన
- వ్యాధిమూలాలు కనుగొని నివారణ మార్గాలపై దిశానిర్దేశం
- ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసింది శూన్యం



- వివరాలు 3 లో..

## అన్నంపెట్టే అన్న క్యాంటీన్లపై విష ప్రచారం

- వైసీపీపై మండిపడ్డ మంత్రి లోకేష్

3 లో



## టీడీపీలోకి ఏలూరు మేయర్ నూర్జహాన్ దంపతులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

3 లో

## టీడీపీతోనే కౌలు రైతులకు న్యాయం

- అధికారం పోయినా ఫేక్ ప్రచారాన్నే నమ్ముకున్న జగన్‌రెడ్డి
- సాక్షిలో తప్పుడు కథనాలు
- బడుగువర్గాల కౌలురైతులకు మేలు జరగటం జగన్‌రెడ్డికి ఇష్టం లేదా
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై ఎందుకంత ద్వేషం



8 లో



## తీరు మారకపోతే కఠిన చర్యలు

హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత మండిపాటు

- వివరాలు 6 లో..



## ప్రజా ప్రభుత్వంపై అబద్ధాల సాక్షిలో రోత రాతలు

- జగన్‌రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజం

7 లో

## జగన్‌రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం



- డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

- వివరాలు 6 లో..

## సీజనల్ వ్యాధులు, విషజ్వరాలపై నిపుణుల కమిటీ

మంత్రి సత్యకుమార్ యాదవ్



వివరాలు 9 లో..

## వైసీపీ ఎమ్మెల్సీ సోదరుడు, అనుచరుల నిర్వాకం



- 63 ఎకరాల దళితుల భూమి కబ్జా
- పొలం దగ్గరకు వెళితే బెదిరింపులు
- తహసీల్దారు, కలెక్టర్లకు చెప్పినా శూన్యం
- ప్రజావినతుల స్వీకరణలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- పరిష్కారం కోసం అధికారులకు ఆదేశం

5 లో



## బాలీవుడ్ నటి కేసులో సజ్జల పాత్రపై దర్యాప్తు జరపాలి: వర్ల

8 లో

చైతన్యరథం

# ఆలయాలకు మహర్దశ!

## సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో దేవాలయాలకు మళ్లీ పునర్వైభవం రానుంది. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన ఆలయాలు ఇప్పుడు మళ్లీ ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనున్నాయి. సీఎం చంద్రబాబు పాలనలో ఆలయాలకు మహర్దశ పట్టనుంది. దేవాదాయ శాఖపై మంగళవారం నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలని, అపచారాలకు చోటు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భక్తులు ప్రశాంతత కోసం, తమ బాధలు దేవుడితో చెప్పుకోవడం కోసం గుళ్లకు వస్తారని...అలాంటి వారికి మంచి దర్శనం, చక్కటి వాతారణం కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ కుటుంబమైనా పుణ్యక్షేత్రానికి వస్తే ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని అన్నారు.

### భక్తుల మనోభావాలు ముఖ్యం

ఇకపై ఎక్కడా బలవంతపు మత మార్పిడులు ఉండకూడదని....ఆ దిశగా దేవాదాయ శాఖ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పటిష్టమైన చర్యల ద్వారా బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవచ్చని అన్నారు. అదే విధంగా దేవాలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదని చెప్పారు. ఏ మతంలో అయినా భక్తుల మనోభావాల ముఖ్యమని సీఎం అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా దేవాదాయ శాఖ అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సులభతర దర్శనం, దేవాలయాల్లో

- దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలి
- అపచారాలకు చోటుండకూడదు
- బలవంతపు మత మార్పిడులు ఆగాలి
- దేవాలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదు
- భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం
- అర్చకుల వేతనం రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంపు
- ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేలు
- వేద విద్యార్థులకు రూ.3 వేల భృతి
- నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు
- పాలక మండళ్లలో మరో ఇద్దరికి అవకాశం
- దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు కమిటీ
- ఆలయాల్లో పరిశుభ్రత. ప్రసాదంలో నాణ్యత. ప్రశాంత వాతావరణం ఉండాలి

పరిశుభ్రత, నాణ్యమైన సేవలు, బస చేయడానికి అనువైన కాటేజ్‌లు, గదులు ఉండాలని అన్నారు. భక్తుల జేబులు ఖాళీ చేసే విధంగా కాకుండా, భక్తులు ఇష్టంగా అక్కడ గడిపే పరిస్థితి కల్పించాలని అన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకానికి మన దగ్గర అనేక అవకాశాలు ఉన్నాయని...వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో రావాలని సీఎం ఆదేశించారు. ఇందు కోసం దేవాదాయశాఖ, అటవీశాఖ, పర్యాటక శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

### ట్రస్ట్‌బోర్డుల్లో మరో ఇద్దరు

దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో అదనంగా మరో ఇద్దరికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. రూ. 20 కోట్లు కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 15 మంది బోర్డు సభ్యులుగా ఉంటారు. దీన్ని 17కు పెంచనున్నారు. ఇలా అన్ని ట్రస్ట్ బోర్డులలో ఇద్దరు చొప్పున అదనంగా సభ్యులను సంఖ్యను పెంచనున్నారు. ట్రస్ట్ బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీ బ్రాహ్మణుడు తప్పకుండా ఉండేలా చూస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు సభ్యుల సంఖ్యను పెంచి వారికి అవకాశం కల్పించనున్నారు.

### అర్చకుల వేతనాలు పెంపు

అదేవిధంగా రూ. 10 వేలు వేతనం పొందే అర్చకులకు ఇకపై రూ. 15 వేలు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయం ద్వారా 1683 మంది లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వం పై ఏటా రూ. 10 కోట్ల భారం పడుతుంది. అదేవిధంగా ధూప, దీప నైవేద్యాలకు దేవాలయాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ఏడాదికి రూ. 32 కోట్ల అదనపు భారం పడుతుంది. వేద విద్య చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకు రూ. 3 వేలు భృతి ఇవ్వాలని సీఎం సూచించారు. నాయీ బ్రాహ్మణులకు కనీసం వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసుకున్న రోజును దేవాదాయ శాఖపరంగా గుర్తించి నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆర్యవైశ్య సంఘాల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

### మొదలుకాని పనులు నిలిపివేత

సిజిఎఫ్ కింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా గత ప్రభుత్వం కొన్ని పనులు ప్రతిపాదించింది అయితే అందులో కొన్ని పట్టాలెక్కగా... కొన్ని పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికే మొదలైన పనులను పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ప్రారంభం కాని పనులను నిలిపివేసి మరో సారి వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సిజిఎఫ్ కింద 243 పనులు ప్రారంభం కాలేదు. అలాగే టిటిడి శ్రీవాణి ట్రస్ట్ కిందవివిధ ప్రాంతాల్లో తలపెట్టిన 1797 దేవాలయాల పనులు ప్రారంభం కాలేదు. వీటిని నిలిపివేయాలని సిఎం ఆదేశించారు. శ్రీవాణి ట్రస్ట్ కింద చేపట్టే దేవాలయాలు, ఇతర నిర్మాణాలపై చర్చించి...అవసరం అయితే వాటికి కేటాయించే నిధులు పెంచి పనులు ప్రారంభిద్దాం అని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో పల్లెల్లో, వాడల్లో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చేవారు. వీటితో ఆలయాల నిర్మాణాలు సాధ్యం కావడం లేదని అధికారులు వివరించారు. దీంతో ఈ మొత్తాన్ని పెంచడానికి, రెట్టింపు చేసి ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో దేవాలయం ఉండేలా చూడాలన్నారు. అదే సమయంలో శ్రీవారి నిధులు ఖర్చుకు జవాబుదారీగా కూడా ఉండాలని సిఎం అన్నారు.

### ఆస్తుల పరిరక్షణకు కమిటీ

దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీల ఏర్పాటు చేయాలని కూడా సమీక్షలో అధికారులకు సీఎం ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ హారతులు మళ్లీ నిర్వహించాలని సీఎం సూచించారు. ప్రతి దేవాలయంలో ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని, అన్ని సర్వీసులు ఆన్‌లైన్ ద్వారా అందాలని సీఎం అన్నారు. గుడికి వచ్చే భక్తులు దర్శనం చేసుకుని వెళ్లడమే కాకుండా ప్రత్యేక పూజలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. అవసరం అయితే ప్రైవేటు సెక్టార్ భాగస్వామ్యంతో హోటళ్ల నిర్మాణం చేపట్టి భక్తులకు వసతులు కల్పించాలని సీఎం అన్నారు. ధనికులే కాకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా బస చేసే పరిస్థితి ఉండాలని సీఎం అన్నారు. దేవాలయాలకు విరాళాలు ఇచ్చిన వారిని ప్రోత్సహించండి... వారి పేర్లు ప్రకటించండి అని అధికారులకు సూచించారు. గతంలో దేవాలయాల్లో జరిగిన పలుఘటనలపై లోతుగా విచారణ జరపాలని అన్నారు. రానున్న రోజుల్లో దేవాలయాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యం

- విజన్ డాక్యుమెంట్ -2047కు సీఎం చంద్రబాబు కసరత్తు
- నీతి ఆయోగ్ ప్రతినిధులతో భేటీ

అమరావతి(చైతన్యరథం): పేదరిక నిర్మూలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 'విజన్ డాక్యుమెంట్ 2047'ను రూపొందించేందుకు సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సీఎం చంద్రబాబుతో నీతిఆయోగ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. వికసిత్ ఏపీ -2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై చర్చించారు. 2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి ఆయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మాక్రో టు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని అత్యుత్తమ ఆహార శుద్ధి పరిశ్రమల కేంద్రంగా రూపొందించేందుకు ప్రణాళికలు..

రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మారుస్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధిపై దృష్టిపెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్, అర్థికాభివృద్ధికి



ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఇప్పటికే చంద్రబాబు తెలిపారు. అన్ని రంగాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం చేస్తామని గతంలో వెల్లడించారు. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేసే యోచన చేస్తున్నట్టు కూడా చంద్రబాబు తెలిపారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్రస్థాయి నుంచి కుటుంబస్థాయి వరకు ప్రణాళికలు రూపొందించేలా ప్లాన్ చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకువచ్చేందుకు సైతం కృషి చేస్తున్నారు. మొత్తానికి 15శాతం గ్రోత్ రేట్ సాధించడమే ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం కూడా పెరిగి ప్రజల ఆర్థిక స్థితిగతులు మారతాయని.. తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని సీఎం భావిస్తున్నారు.

# టీడీపీలోకి ఏలూరు మేయర్ నూర్జహాన్ దంపతులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్





అమరావతి(చైతన్యరథం): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి) నేతృత్వంలో ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్ఎమ్ఆర్ పెదబాబు మంగళవారం టీడీపీలో చేరారు. దీంతో ఏలూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లయింది. వీరితో పాటు ఈయూడీఏ మాజీ ఛైర్మన్, ప్రస్తుత వైసీపీ పట్టణ అధ్యక్షుడు బి.శ్రీనివాస్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మంచం మైబాబుతో పాటు పలువురు వైసీపీ నేతలు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరిందరికీ పసుపు కండువాలు కప్పిన లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటమి నుంచి వైసీపీ గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

## అన్నంపెట్టే అన్న క్యాంటీన్లపై

# విష ప్రచారం

- వైసీపీపై మండిపడ్డ మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): తణుకు అన్న క్యాంటీన్లో ప్లేట్లు శుభ్రంచేసే అంశంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు పడేసింది వైసీపీ మూకలేనని మండిపడ్డారు. సింక్‌లో నుంచివాటిని తీస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లపై విష ప్రచారం చేసేందుకే సైకో బ్యాచ్ ఈ పనిచేసింది. సింక్‌లో ఉన్న ప్లేట్లు తీస్తుంటే మురుగు నీటిలో శుభ్రం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. రుచి,శుచి,శుభ్రతకు అన్న క్యాంటీన్లో అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. చేతులు కడిగే స్థలంలో వైసీపీ మూకలు అన్నం ప్లేట్లు వేసి వీడియో తీశారు. అన్న క్యాంటీన్లపై సైకో జగన్ విషం చిమ్ముతున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వివరాలు తెలుసుకున్న మంత్రి నారాయణ

తణుకు అన్న క్యాంటీన్‌లో శుభ్రత పాటించడం లేదన్న ప్రచారంపై ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ ఆరా తీశారు. హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు, అధికారులు నుంచి వివరాలు తెలుసు కున్నారు. ప్లేట్లను మురికినీటిలో కడుతున్నారనేది పూర్తిగా అవాస్తవమని అధికారులు మంత్రికి తెలిపారు. వాష్ బేసిన్ లోని ప్లేట్లు తీస్తుంటే వీడియో తీసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఎక్కువమంది రావడంతో డస్ట్ బిన్‌కు బదులుగా ప్లేట్లు వాష్ బేసిన్లో పెట్టారని అధికారులు వివరించారు. సోషల్ మీడియాలో పెట్టిన వీడియో వాస్తవం కాదని స్పష్టం చేశారు. పాత్రలు, ప్లేట్లు శుభ్రం చేసేందుకు అన్న క్యాంటీన్లలో ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు మంత్రికి వివరించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఉండవల్లిలోని ఆయన నివాసంలో బీజేపీ నేషనల్ జాయింట్ జనరల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్) శివప్రకాష్, రాజమండ్రి ఎంపీ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఉద్దానం కిడ్నీ బాధితులకు

# అండగా మన చంద్రన్న

- సిద్ధమైన కార్యాచరణ
- త్వరలో కొలంబియా వర్సిటీ బృందం పర్యటన
- వ్యాధిమూలాలు కనుగొని నివారణ మార్గాలపై దిశానిర్దేశం
- ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసింది శూన్యం



అమరావతి(చైతన్యరథం): దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతాన్ని కబళిస్తున్న కిడ్నీ వ్యాధికి కళ్లెం వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యాచరణ రూపొందించారు. వ్యాధి మూలాలు కనుగొని నివారించేందుకు అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ బృందం త్వరలో ఉద్దానంలో పర్యటించనుంది. గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగా కిడ్నీవ్యాధి సమస్య ఒక్క శ్రీకాకుళం జిల్లాకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని పలు జిల్లాలకూ ఈ వ్యాధి చాపకింద నీరులా వ్యాపించింది. గతంలో తిత్లీ తుపాను కారణంగా కకావికలమైన ఉద్దానం ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్లిననాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కిడ్నీ బాధితుల సమస్యలను చూసి చలించిపోయారు. యుద్ధ ప్రాతిపదికన పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రంతో పాటు 200 పడకల సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి నిర్మిస్తే కిడ్నీ బాధితులకు మెరుగైన వైద్యం అదుతుందని భావించి 4.50ఎకరాల స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేశారు.ఇంతలో ఎన్నికలు రావడం జగన్ అధికారంలోకి రావడంతో పనులు నిలిచిపోయాయి. ఉద్దానంలో కిడ్నీ బాధితులకు అది చేశాం... ఇది చేశామని ఐదేళ్లు ప్రచారార్భాటమే కానీ జగన్‌రెడ్డి చేసిందేమీ లేదు. తూతూమంత్రంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగన్‌రెడ్డి మళ్లీ అటు వైపు చూసిందే లేదు. నిర్మాణ పనులు ఎంత వరకూ వచ్చాయో పట్టించుకున్నదీ లేదు. హామీలు గుప్పించి అరచేతిలో వైకుంఠం చూపించి చేతులు దులుపుకున్నాడు.

### కిడ్నీ బాధితులకు చంద్రబాబు చేసింది..

- కిడ్నీ బాధితులకు తొలిసారిగా రూ. 2500 పెన్షన్ మంజూరు.
- 1,20,000 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు.
- 27 రకాల ఉచిత మందుల పంపిణీ.
- పలాస, ఇచ్ఛాపురం, పాలకొండలో ఐదు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు.
- రూ.1900 కోట్ల వ్యయంతో ఉద్దానంలో సురక్షిత తాగునీటి పనులకు శ్రీకారం-తొలి విడతగా రూ. 468 కోట్లు ఖర్చు.
- రూ. 2 కే స్వచ్ఛమైన నీరు పంపిణీ.
- పలాసలో రూ. 50 కోట్ల వ్యయంతో కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటుతో పాటు 200 పడకల సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి నిర్మాణానికి 4.50 ఎకరాల స్థలం కేటాయింపు.
- ఉద్దానం ప్రాంతంలో కలుషిత నీటి వల్లే వ్యాధులు పెరుగుతున్నాయని పరిశోధనల్లో తేలడంతో 2018లో ఎన్టీఆర్ సుజల పథకం అమలు చేసి ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని ఏడు మండలాల్లో 167 మినీ ప్లాంట్లు ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా.

### కిడ్నీ బాధితులను గాలికొదిలేసిన జగన్ రెడ్డి

- కిడ్నీ బాధితులకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు చేపట్టిన సుజలధార ప్రాజెక్టును జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. 2019లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సమయంలో 2022 కు పూర్తి చేసేస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేశారు.
- ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కనీసం పైపు లైన్లు, ట్యాంకులు, కుళాయిల పనులు సగం కూడా పూర్తికాలేదు. ఒక్క పనీ పూర్తికాకుండా 807 గ్రామాలకు నీరు సరఫరా చేస్తామని బూటకపు ప్రచారం చేశారు.
- అలాగే రూ. 700 కోట్ల విలువైన సుజలధార ప్రాజెక్టుకు మొత్తం నిధులు తమ ప్రభుత్వమే వ్యయం చేసినట్టు జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకున్నాడు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ 50% , రాష్ట్ర వాటాగా నాబార్డు నుంచి 50% నిధులతోనే ప్రాజెక్టులు పనులు జరిగాయి.
- కిడ్నీ బాధితులకు రూ. 10 వేల పెన్షన్ విషయంలో జగన్ రెడ్డి మోసమే చేస్తున్నాడు. వేలాదిమంది వ్యాధితో బాధపడుతుంటే కేవలం వందల మందికే పెన్షన్ ఇచ్చి చేతులు దులుపుకున్నాడు.
- గత ఐదేళ్లలో ఉద్దానంలో రోగులకు ప్రభుత్వం నుంచి వైద్యం సరిగా అందలేదు.
- వారికి కావాల్సిన మందులు అరకొరగా అందించారు.
- వైద్యుల కొరత తీర్చలేదు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి రోగులకు అందాల్సిన వైద్య సేవలూ అంతంతమాత్రంగానే అందాయి.

# ఉత్తమ ఇంధన సామర్థ్య రాష్ట్రంగా ఏపీ

- సీఎం చంద్రబాబు వెల్లడి
- ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో భేటీ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ను బెస్ట్ ఎనర్జీ ఎఫిషియంట్(ఉత్తమ ఇంధన సామర్థ్యం) రాష్ట్రంగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టామని అన్నారు. సచివాలయంలో ఈఈఎస్ఎల్(ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్) సీఈఓ విశాల్ కపూర్, ఆ సంస్థ






ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మంగళవారం సమావేశమై రాష్ట్రంలో ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. పీఎంఏవై పథకంలో భాగంగా ఇళ్లకు ఇంధన సామర్థ్య పరికరాలు సబ్సిడీలో అందించడం, సబ్సిడీలో ఈ-సైకిల్, ప్రభుత్వ ఉద్యోగులకు విద్యుత్ పరికరాలు సబ్సిడీలో అందజేయడంతో పాటు పలు అంశాలపై ఈఈఎస్ఎల్ సంస్థ ప్రతినిధులు సీఎంతో చర్చించారు. ఎలక్ట్రిక్ సైకిళ్లను సబ్సిడీలో డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు అందిస్తామని ఈఈఎస్ఎల్ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎలక్ట్రికల్ సైకిల్ మోడల్స్ ను సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... ఈఈఎస్ఎల్ తో గృహ నిర్మాణ, ఇంధన, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ సహా పలు కీలక విభాగాలు కలిసి పనిచేస్తాయన్నారు. ఇంధన సామర్థ్యంలో రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఆర్థికంగా, పర్యావరణ పరంగా లబ్ధి చేకూరేలా విధానాలు ఉండాలని, ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈఎస్ఎల్ ప్రతినిధులకు సూచించారు. ఆర్టీసీలో కూడా పెద్ద ఎత్తున విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ భవనాల్లో కూడా సోలార్ వినియోగం పెంచబోతున్నట్లు తెలిపారు. ఎనర్జీ జనరేషన్‌తో పాటు సేవింగ్ కూడా ముఖ్యమని సీఎం అన్నారు. స్వల్పకాలిక ప్రయోజనాలతో పాటు దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో రాష్ట్రంలో 25 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేశామని, కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికొదిలేసిందని అన్నారు. దీని వల్ల 60 శాతం వీధి దీపాలు మాత్రమే వెలుగుతున్నాయని అన్నారు. త్వరలో మళ్లీ ఎల్ఈడీ దీపాల వెలుగులు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వివరించారు.



## పిన్నెల్లి అనే వాడు ఒక పిల్లి లాంటోడు



- పవర్ ఉంటే ఒకలా... పవర్ లేకపోతే ఒకలా ఉంటాడు
- మమ్మల్ని చంపడానికి పిన్నెల్లి పథకం వేశాడు
- మాపై దాడి చేసిన తురుకా కిషోర్, సూత్రధారి పిన్నెల్లిపై చర్యలు తీసుకోవాలి
- పల్నాడు జిల్లా అడిషినల్ ఎస్పీకి బుద్దావెంకన్న ఫిర్యాదు

పల్నాడు (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పిన్నెల్లి బ్రదర్స్ అకారణంగా తమపై దాడి చేశారని అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా అడిషినల్ ఎస్పీ లక్ష్మీపతిని బుద్దా వెంకన్న కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2020మార్చి 11న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెబితేనే తాను, బోండా ఉమా మాచర్లకి వెళ్ళామని, ఆ సమయంలో తమపై పిన్నెల్లి బ్రదర్స్ అకారణంగా దాడి చేశారన్నారు. ఈ దాడిలో పాత్రధారి తురకా కిషోర్, సూత్రధారి పిన్నెల్లి తెలిపారు. మా కారుపై పెద్ద పెద్ద రాళ్లతో కొట్టి దాడి చేశారు. మాపై దాడి చేసిన వారికి మాచర్ల మున్సిపల్ చైర్మన్ పదవి ఆఫర్ చేశారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడానికి మాపై దాడి ఒక సంకేతమని బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మాచర్లని పిన్నెల్లి తయారు చేశారని మండిపడ్డారు. తమపై దాడి చేసినప్పుడు ఏ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అప్పటి సంఘటలను గుర్తుచేశారు. అధికారం ఉంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి... లేకపోతే పిల్లి రామకృష్ణారెడ్డి అంటూ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. మమ్మల్ని చంపడానికి పిన్నెల్లి పథకం వేశారు.

మాపై దాడి కేసులో పిన్నెల్లి మొదటి ముద్దాయని అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. పిన్నెల్లి నీకు మూతి మీద మీసం ఉంటే సరే చూకుందాం. అన్ని ఆలోచించే ఈ కేసు పెట్టాను. ఈ కేసులో నీకు శిక్ష పడే వరకూ నేను పోరాడుతాను. అధికారం ఉంది కాబట్టి అప్పుడు పిన్నెల్లి తప్పించుకున్నాడు. మాపై దాడి చేసి ఆ వీడియో క్లిప్పింగ్స్ కూడా వారే బయటకు వదిలారు. ఎస్పీకి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదు. పవర్ ఉంటే ఒకలా పవర్ లేకపోతే ఒకలా ఉంటారు. పిన్నెల్లి అనే వాడు ఒక పిల్లి లాంటోడు. ఒక మంచి పని కోసం మమ్మల్ని చంద్రబాబు మాచర్లకు పంపారు. పిన్నెల్లి బ్రదర్స్ ప్రజాస్వామ్యంలో తిరగడానికి అనర్హుడు. పిన్నెల్లి దుర్మార్గాలను ఇప్పటికైనా పూర్తిగా అణచివేయాలని బుద్దావెంకన్న పేర్కొన్నారు.

## అన్న క్యాంటీన్లకు రూ.5 లక్షల విరాళం

**విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ ఔదార్యం**

అమరావతి(చైతన్యరథం): అన్న క్యాంటీన్లకు గుంటూరు నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ రూ. 5లక్షలు విరాళమిచ్చారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలిగా సుదీర్ఘంగా సేవలందించి ఆమె ఉద్యోగ విరమణ చేశారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కు అందజేశారు. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆమె స్ఫూర్తిని కొనియాడారు.



## కుట్రతోనే గల్లా రామచంద్రరావుపై ఆరోపణలు

**ఆరోపణలపై వివరణ ఇచ్చిన స్థల యజమాని**

గుంటూరు(చైతన్యరథం): శ్రీ భ్రమర టౌన్‌షిప్ అధినేత గల్లా రామచంద్రరావుపై ఉద్దేశపూర్వకంగానే కమ్మా వెంకట్రావు అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేసినట్లు స్థల యజమాని చల్లా రమేష్ వివరణ ఇచ్చారు. పిడుగురాళ్లకు చెందిన కమ్మా వెంకట్రావు(ఫిర్యాది) వడ్డీ వ్యాపారి. అతని వద్ద చల్లా రమేష్(స్థల యజమాని) కొంత నగదును వడ్డీకి తీసుకుని హామీగా పొలాన్ని తాకట్టు పెట్టాడు. అలా నాలుగెకరాలు, మూడెకరాలు తాకట్టు పెట్టాడు. అయితే అప్పు తీర్చడం కోసం మొదటి నాలుగు ఎకరాలు భ్రమర వారికి రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం రోడ్లు బద్దలు కొట్టించి బెదిరించి ఒప్పందం కంటే రెట్టింపు డబ్బులు డిమాండ్ చేయడంతో కష్టమర్లకు న్యాయం చేయటం కోసం నష్టాన్ని భరిస్తూ కంపెనీ వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వచ్చిందన్నారు.



అలాగే తాను మిగిలిన అప్పుకు వెంకట్రావుకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తూ వస్తున్నానని, 2023లో తన మిగిలిన స్థలాన్ని శ్రీ భ్రమర టౌన్ షిప్‌కు అమ్మేందుకు ఏర్పాట్లు చేసుకోగా రూ. 10 వడ్డీ చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తానని బెదిరించారని తెలిపాడు. దీనిపై అప్పట్లోనే పిడుగురాళ్ల పోలీసుస్టేషన్, ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చల్లా రమేష్ వివరణ ఇచ్చారు. ఇప్పుడు మరలా గల్లా రామచంద్రరావు సతీమణి గల్లా మాధవి ఎమ్మెల్యే కావడంతో అసత్య ఆరోపణలు చేసి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని దంపతులను బెదిరించే ఉద్దేశంతో కొంతమంది అండతో మూడెకరాలకు అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని తెలిపారు. అతనికి మొదటి నుంచి ప్రభుత్వ ఆఫీసులలో పిటిషన్లు పెట్టించడం, బ్లాక్‌మెయిల్ చేయడం అలవాటేనని, ఈ విషయం అందరికీ బాగా తెలుసునన్నారు. ఈ స్థల వివాదం తనకు, కమ్మా వెంకట్రావు మధ్యేనని, గల్లా రామచంద్రరావు పాత్ర

చైతన్యరథం

# వైసీపీ ఎమ్మెల్సీ సోదరుడు, అనుచరుల నిర్వాకం



- 63 ఎకరాల దళితుల భూమి కబ్జా
- పొలం దగ్గరకు వెళితే బెదిరింపులు
- తహసీల్దారు, కలెక్టర్లకు చెప్పినా శూన్యం
- ప్రజావినతుల స్వీకరణలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- పరిష్కారం కోసం అధికారులకు ఆదేశం

మంగళగిరి(చైతన్యరథం): దళిత కుటుంబాలు 40 మందికి 1988లో మంజూరు చేసిన 63 ఎకరాల ప్రభుత్వ భూమిలో వైసీపీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి తమ్ముడు జెడ్పీటీసీ దేవ సాని సత్యనారాయణరెడ్డి 27 ఎకరాలు, ఎమ్మెల్సీ అనుచరులు మిగిలిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని కడప జిల్లా శ్రీ కాశీనాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన బాధితులు వాపోయారు. పొలం దగ్గరకు వెళితే అనరాని మాటలు అంటూ బెదిరిస్తున్నారని తహసీల్దారు, ఎంపీడీవో, కలెక్టర్ల చుట్టూ తిరిగినా పట్టించు కోవడం లేదని మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతల ముందు వాపోయారు. కార్యాలయంలో బుధవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు తమకు న్యాయం చేయాలని కోరారు.

- కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావుల పాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆమదాల చెరువుకు సంబంధించిన దాదాపు ఐదు ఎకరాలకు పైగా భూమిని ఆక్రమించి నాటి వైసీపీ ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం ఆర్డీవో వసంతరాయుడులు అక్రమ లేఅవుట్‌లు వేశారని రావులపాలెం తెలుగు యువత అధ్యక్షు డు కోట చంద్రశేఖర్ ఫిర్యాదు చేశాడు. దీనిపై గతంలో ఏపీసీసీఎల్ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలే దని, చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోకుండా జగ్గిరెడ్డి అడ్డుకున్నాడని తెలిపారు. చెరువులో అక్ర మ లేఅవుట్‌లకు కారకుడైన జగ్గిరెడ్డి, అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- వైసీపీ నేతలు తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసి ఇబ్బంది పెడుతున్నా రని తిరుపతికి చెందిన మల్లికార్జునరావు ఫిర్యాదు చేశాడు. కోర్టుకు వెళితే తనకే సానుకూ లంగా తీర్పు వచ్చిందని తనకు న్యాయం చేయాలని కోరాడు.
- వైసీపీ హయాంలో టీడీపీ నేతలను అసభ్యంగా తిడుతూ అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన పోలీసు అధికారి మల్లికార్జున గుప్తాపై చర్యలు తీసుకోవాలని నంద్యాలకు చెందిన జె.వి.మనోహర్ రెడ్డి ఫిర్యాదు చేశాడు.
- గత ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డుల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని తమకు న్యాయం చేయాలని ఏపీ సాంస్కృతిక శాఖ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇప్పించాలని పలువురు కళాకారులు వేడుకున్నారు.
- బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళితే తన భూమిని ఆక్రమించి దిక్కున్న చోట చెప్పుకోమంటు న్నారని భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని తన భూమి ఇప్పిం చాలని గుంటూరు జిల్లా కాకుమాను మండలానికి చెందిన చల్లగిరి అంకమ్మరావు వాపోయాడు.
- నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ నేతల ప్రోద్భ లంతో సీఐ విజయ్‌భాస్కర్, ఎస్సై పి.నాగార్జునలు తనపై అక్రమ కేసులు పెట్టి రౌడీ షీట్ ఓపెన్ చేశా రని. చిత్రహింసలు పెట్టి వేధించారని నంద్యాల జిల్లాకు పగిద్యాల మండలం కె.మచ్చుమర్రి గ్రామా నికి చెందిన కాటం చిన్ననాగన్న వాపోయాడు. తాను టీడీపీ కోసం పని చేస్తున్నానన్న కోపంతోనే తనపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని తనపై అక్రమ కేసులను తొల గించాలని వేడుకున్నాడు.
- తన కూతురు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం ఓ మెడికల్ అకాడమీలో చేరిందని అక్కడ ఫుడ్ పడక జ్వరం రావడంతో మధ్యలో మానుకోవాల్సి వచ్చింద ని గుంటూరుకు చెందిన గద్దం వెంకటేశ్వర్లు తెలిపాడు. అప్పటికే రూ.50,500 ఫీజు కట్టామని.. మొత్తం ఫీజుకడితే కాని సర్టి ఫికెట్లు ఇవ్వమని చెబుతున్నారని వాపోయాడు. తన కూతురికి ఎం ఈఎస్‌టీ కౌన్సిలింగ్ ఉందని.. డబ్బులు కట్టుకోలేని పరిస్థితి అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందిం చి న కేంద్ర మంత్రి ఆ అకాడమీ నిర్వాహకులకు ఫోన్ చేసి మాట్లాడారు.
- తీసుకున్న అప్పును తిరిగి కడతామని చెప్పినా పోలీసుస్టేషన్‌కు పిలిపించి తన కొడుకును తీవ్రం గా కొట్టి చంపారని అనంతపురం జిల్లా యల్లనూరు మండలం జంగంపల్లికి చెందిన మాదినేని రామం జినమ్మ వాపోయారు. తమ కొడుకు చావుకు కార కులపై పుట్లూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
- కడప జిల్లా కాశీనాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ ఎస్సీ కులస్తులు తమ గోడు చెప్పుకుంటూ శ్మశానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు పక్కన వంకల్లో శవాలను పూడ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు.తమకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని శ్మశానానికి కేటాయించాలని కోరారు.
- విజయవాడ భవానీపురం వెల్డింగ్ వర్కర్స్ యజ మానుల సంక్షేమ సంఘం సభ్యులు సమస్యలు వివరిస్తూ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూమిని గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీఐఐసీ కేటాయించినా తరువాత వచ్చిన వైసీపీ పట్టించుకోలేదని ఆగిపోయిన ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటును ప్రారంభించాలని సంఘ అధ్యక్షుడు మధురాం తకం శ్రీనివాసరావు వేడుకున్నాడు.







## పదవుల కోసం పోటెత్తిన నేతలు

అనేక మంది భూ కబ్జా బాధితులతో పాటు పింఛ న్లు, ఉద్యోగాలు, చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ అందించి ఆదుకోవాలని పలువురు వినతులు అందించారు. మరి కొందరు చదువు కోసం సాయం కోరారు. చేసిన పను లకు బిల్లులు ఇప్పించాలని కాంట్రాక్టర్లు వేడుకున్నారు. తమకు సరైన టైం స్కేల్ వర్తింప చేయడం లేదని నాన్ టీచింగ్ ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన నేతలు పదవులను ఆశిస్తూ రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చిన నేతలు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయు డులకు తమ వినతులు అందించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.













# తీరు మారకపోతే కఠిన చర్యలు

- లేపాక్షి ఎంజేపీ బీసీ హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత మండిపాటు
- హాస్టల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీలు
- అపరిశుభ్ర వాతారణం, బియ్యంలో పురుగులపై తీవ్ర ఆగ్రహం
- రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యంపైనా మంత్రి అసహనం
- ఏ సమస్య ఉన్నా స్వయంగా తనకు ఫోన్ చేయాలని విద్యార్థులకు మంత్రి సవిత సూచన



హిందూపురం(చైతన్యరథం): మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా... పురుగుల అన్నం పెడతారా..మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజేపీ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ పారిశుద్ధ్య సిబ్బందిని, వార్డెన్‌ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. సత్య సాయి జిల్లా హిందూపురంలోని లేపాక్షి ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి సవిత మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి, హాస్టల్ అంతా కలియ తిరిగారు. అన్ని గదులను, బాత్‌రూమ్‌లను మంత్రి పరిశీలించారు. బాత్‌రూమ్‌లకు తలుపులు, విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. బాత్‌రూమ్‌ల చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం ఉండడం పైనా పారిశుధ్య సిబ్బందిపై మంత్రి మండిపడ్డారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇళ్లల్లో ఇలాగే ఉంచుతా రా... మీ పిల్లను ఇలాగే పెంచుతున్నారా.. అంటూ పారిశుద్ధ్య సిబ్బందిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్‌కు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలున్నప్పుడు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. బయట ఆహారాన్ని హాస్టల్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలని వార్డెన్‌కు స్పష్టంచేశారు.








### గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి

అనంతరం మంత్రి సవిత స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో రికార్డుల నిర్వహణ సరిగ్గా లేక పోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూప కపోవడంపై మండిపడ్డారు. ఇలాగేనా రికార్డులు నిర్వహించేదని వార్డెన్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు ఉండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్ని పిల్లలకు వండిపెడుతున్నారా అని వార్డెన్‌పై ఫైర్ అయ్యారు. మంచి బియ్యం తీసుకొచ్చి, విద్యార్థులకు వండిపెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు ఎప్పటికప్పుడు పొందుపర్చాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తరగతుల గదులతో పాటు విద్యార్థులు విశ్రాంతి తీసుకునే హాస్టల్ గదులను మంత్రి సవిత పరిశీలించారు. హాస్టల్ గదుల్లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి, వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్‌ను నిలదీశారు. తక్షణమే గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు.

### భయంలేకుండా నాకు ఫిర్యాదు చేయండి

తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా... చదువు బాగా చెబుతున్నారా.. అని విద్యార్థు లను అడిగి తెలు సుకున్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా చెప్పలేక పోతే... తనకు ఫోన్ చేసి చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా భయం లేకుండా తన దృష్టికి తీసుకు రావాల న్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటకు సాగు, తాగునీరు అందించేందుకు కృషి



- వేదాద్రి ఎత్తిపోతలను వినియోగం తీసుకొస్తా
- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య
- మంత్రి నిమ్మలను కలిసి నిధుల కోసం వినతి

జగ్గయ్యపేట(చైతన్యరథం): నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగు,తాగునీరు అందించ డానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బుధవారం విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని గారితో కలిసి విజయవాడలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడును కలిశారు. నియోజకవర్గంలోని మున్నేరు పోలంపల్లి డ్యాం అభివృద్ధి, వేదాద్రి ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి కోసం అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయమై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేటకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. ముక్త్యాల, వేదాద్రి, పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్లు పరిశీలించి వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కంచల, వేదాద్రి స్కీమును అభివృద్ధి చేసి పునఃప్రారంభించుకోవాలని భావిస్తున్నట్లు వివరించారు. పోలంపల్లి ఆయకట్టుకు శాశ్వతంగా సాగునీరు అందించేలా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రక్షిత తాగునీరు అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

## జగన్‌రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం

- డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు
- కరెంట్ బిల్లులు పెంచి ప్రజల రక్తం తాగారు
- ప్రజలపై ఎట్టి పరిస్థితుల్లో భారం వేయబోం
- గాడిలో పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయిం దని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. వారి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పులు అంతకంతకు పెరిగాయన్నారు. డిస్కంల అప్పుల పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి ప్రజల రక్తం తాగారని ధ్వజమెత్తారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పులు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కానీ నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికీ రూ.34,954 కోట్లు బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసీపీ ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.

### గత ప్రభుత్వంలో డిస్కంల పనితీరు దారుణం

గత ప్రభుత్వంలో డిస్కంల పనితీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంలు 'ఏ' నుంచి బీ,సీ,డీ కేటగిరీలకు పడిపోయినట్లు గుర్తు చేశారు. రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు కూడా పెరిగిందని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో 'ఏ' రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని.. సవాళ్లు మనకు కొత్తేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో చంద్రబాబుకు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పు డు విద్యుత్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్‌లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజు ల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



## అట్లాంటాలో
# ఎమ్మెల్యే వెనిగండ్ల దంపతులకు సన్మానం

- కార్లతో భారీ ర్యాలీ చేపట్టిన మిత్రులు, ఎన్నారైలు
- ఇక గుడివాడ ప్రజలతోనే ప్రయాణమన్న రాము
- అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు

గుడివాడ(చైతన్యరథం): గుడివాడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన వెనిగండ్ల రాము సన్మాన కార్యక్రమం అట్లాంటా నగరంలో మీట్ అండ్ గ్రేట్ పేరుతో ఫ్రెండ్స్ ఆఫ్ రాము ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వగృహం నుంచి ఎమ్మెల్యే రాము, సుఖద దంపతులతో ఎన్నారైలు అట్లాంటా నగర వీధుల్లో టీడీపీ జెండాలతో కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సన్మాన కార్యక్రమం జరు గుతున్న సంక్రాంతి ఫంక్షన్ హాలు దగ్గర టపాసులు కాలుస్తూ డప్పు వాయిద్యాల మధ్య వారికి ఘనస్వాగతం పలికారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిత్రులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులు రాము సాధించిన అఖండ విజయాన్ని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిలో తాము తప్పకుండా భాగస్వామ్యం అవుతామని పలువురు ఎన్నారైలు ప్రకటించారు.

### గుడివాడ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి

వెనిగండ్ల రాము మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టేలా గుడివాడ ప్రజల ఆశీస్సులతో రికార్డు స్థాయి విజయం సాధించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటినుంచే తనపై అసలు బాధ్యత మొదలైందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్టు తెలిపారు. 20 ఏళ్ల పాటు వెనుకబడిన గుడివాడను అభివృద్ధి చేయడం తన ఒక్కడి వల్ల అయ్యే పనికాదన్నారు. గుడివాడ అభివృద్ధికి భవిష్యత్తులో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇకపై తన జీవితమంతా గుడివాడ ప్రజలతో కలిసి సాగుతుందని ప్రకటించారు. తమపై ఇంతటి ఆదరాభిమానాలు చూపుతున్న మిత్రులు, సన్నిహితులు, ఎన్నారైలకు రాము సతీమణి సుఖద ధన్యవాదాలు తెలిపారు. ఇకపై రాము సాగించే పయనంలో కూడా ప్రతిఒక్కరూ ఇదే సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాము దంపతులను ఘనంగా సన్మానించారు.



## గురుకుల పాఠశాలలో కలుషితాహారం
# 23 మంది విద్యార్థినులకు అస్వస్థత



కాకినాడ, అమరావతి(చైతన్యరథం): కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఉదయం నుంచీ కడుపునొప్పి, విరేచనాలతో బాధపడుతున్న విద్యార్థినులను వెంటనే ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థినుల అస్వస్థతకు కలుషితాహారమే కారణమని ప్రాథమికంగా వైద్యులు నిర్ధారించారు.

వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థినులకు చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం



లేదని, విద్యార్థినులు కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా

విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరం ఆసుపత్రికి స్పెషలిస్టు వైద్యులను పంపించాలన్నారు. గురుకులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, అక్కడి తాగు నీరు పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.

### అందరూ క్షేమంగా ఉన్నారు: మంత్రి డోలా

కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఘటనపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు అందరూ క్షేమంగా ఉన్నారని, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డోలా తెలిపారు.



### మెరుగైన చికిత్స అందించాలి: మంత్రి లోకేష్

కాగా విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన తనను ఆందోళనకు గురి చేసిందన్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.



## కూటమి పాలన ఓర్వలేకే
# ఫేక్ రెడ్డి ఫేక్ ప్రచారాలు

- ప్రజా ప్రభుత్వంపై అబద్ధాల సాక్షిలో రోత రాతలు
- పేదల కడుపునింపే అన్న క్యాంటీన్లపై తప్పుడు ప్రచారం
- తల్లికి వందనం, క్యాబినెట్ మీటింగ్‌పైనా నీచ కథనాలు
- అసత్యమేవ జయతే అని క్యాప్షన్ పెడితే బాగుంటుంది
- రాయలసీమకు ఏం చేశారు? అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- జగన్‌రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమై ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో జగన్‌రెడ్డి ఫేక్ ప్రచారాలే పనిగా పెట్టుకున్నారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడి యా సమావేశంలో కూటమి ప్రభుత్వం మీద దుష్ప్రచారాలపై మండిపడ్డారు. పేదల ఆకలి తీర్చాలన్న సదుద్దే శంతో అన్న క్యాంటీన్లు పెడితే వాటిపైనా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవ స్థానాన్ని తెలంగాణకు అప్పగించా మంటూ దుష్ప్రచారాలు, ఇంకా సమీక్ష దశలోనే ఉన్న తల్లికి వందనంపై కూడా ఫేక్ ప్రచా రాలు చేయిస్తున్నారని మండి పడ్డారు. భారతిరెడ్డి సాక్షి పత్రికలోని సత్యమేవ జయతే అనే క్యాప్షన్‌ను అసత్యమేవ జయతేగా మార్చు కుంటే బాగుంటుందేమోనని సలహా ఇచ్చారు. 28వ క్యాబినెట్ మీటింగ్ ఉంటుందని 16వ తేదీనే సర్క్యులర్ జారీ చేశాం.. కానీ ఎటు వంటి ఆధారాలు లేకుండా క్యాబినెట్ మీటింగ్ కావాలనే వాయిదా వేశారంటూ లోకేష్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అదే పంథాను కొనసాగిస్తూ టీడీపీ కార్యకర్తలు, నాయకులు, లోకేష్, చంద్రబాబుపై ఫేక్ వార్తలు, ఫేక్ ప్రచారాలు కొన సాగిస్తే ఈసారి 11 సీట్లు కాదు కదా పార్టీనే మూసేసుకుని పరిస్థితి తప్పదని వ్యాఖ్యానించారు.

### జగన్‌రెడ్డివి శవ రాజకీయాలు

ప్రజలు మీ ఫేక్ ప్రచారాలు తెలుసుకుంటున్నారు కాబట్టే నంద్యాల,కర్నూలు లాంటి చోట్ల కూడా వైసీపీకి కోలుకోలేని ఫలితాలు వచ్చాయన్నారు. నంద్యాలలో వైసీపీ కార్యకర్తలు గొడవపడి హత్య జరిగితే అది టీడీపీ వాళ్లే చేయించారంటూ ప్రెస్ మీట్లు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎన్ని హత్యలు జరిగినా ఏ రోజైనా బయటికొచ్చారా? ఎంత మంది వైసీపీ కార్యకర్తలను ఆదుకున్నారు? ఎంత మంది కార్యకర్తలను పరామర్శించారు? అని ప్రశ్నించారు. హత్యలు చేసిన వారినే తన పక్కన పెట్టుకుని రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్న సంగతి వాళ్లకు అర్థం కావటం లేదన్నారు. జగన్‌రెడ్డి శవ రాజకీయాలకు కేరాఫ్ అని ధ్వజమెత్తారు.

### రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

కేంద్ర బడ్జెట్‌లో రాయలసీమకు రైల్వేస్, ఇండ స్ట్రియల్ హబ్‌ల ఏర్పాటుకు నిధులు కేటాయించారు.. జగన్‌రెడ్డి కూడా అదే రాయలసీమ వ్యక్తే కదా మరి రాయలసీమ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్క పరిశ్రమనైనా రప్పించారా? రాయలసీమలోని నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమైనా ఇప్పించారా? అని ప్రశ్నించారు. రాయలసీమ అభివృద్ధి గురించి ఆలోచిం చే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు జగన్‌రెడ్డి అసమర్థత వల్ల మధ్యలో ఆగిపోయాయని, రానున్న ఐదేళ్లలో వాటిని ఖచ్చితంగా పూర్తి చేసేందుకు చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని, తప్పకుండా పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

# బాలీవుడ్ నటి కేసులో సజ్జల పాత్రపై దర్యాప్తు జరపాలి

- ఈ బూతు బాగోతానికి ఆయన కెప్టెన్‌లా ఉంది
- మొవ్వ వైసీపీ నేత, ఆమెకు మధ్య కథ నడిపారా?
- ముంబాయి నుంచి రప్పించాల్సిన అవసరం ఏంటి?
- ప్రత్యేక విమానం, ప్రత్యేక టీం హంగామా అవసరమా?
- దొంగ కేసులు పెట్టి తీసుకురావాలని ఎందుకు చెప్పారు?
- పోలీసు కమిషనర్, ఐపీఎస్‌లకు అంత ఉత్సాహం ఏంటి?
- మహిళా కమిషన్ ఎందుకు నోరు విప్పలేదో చెప్పాలి?
- వైసీపీ బూతు బాగోతాలన్నీ బయటకు రావాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): మొవ్వ వైసీపీ నాయకుడు, ముంబాయి సినీనటి బాగోతం కేసును దర్యాప్తు జరపాలని, ఈ కేసులో సజ్జల పాత్ర ఏంటో తెలియాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీ య కార్యాలయంలో మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు. జగన్ పరిపాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, పోలీసు వ్యవస్థను జగన్ దుర్వినియోగం చేసినట్లుగా దేశంలో ఏ ముఖ్యమంత్రి దుర్వినియోగం చేయలేదన్నారు. మొవ్వ ప్రాంతానికి చెందిన వైకాపా నాయకునికి, బాలీవుడ్ సినీ నటికి మధ్య జరిగిన చీకటి బాగోతానికి అనాడు అన్నీ తానై సజ్జల రామకృష్ణ కథ నడిపినట్లు తెలుస్తోందని, వైసీపీ నాయకుడిని కాపాడటానికి సజ్జల చాలా తాపత్రయ పడ్డారని వ్యాఖ్యానించారు. ఆ నటిపై దొంగ కేసు పెట్టి ముంబాయి నుంచి విజయవాడకు తీసుకురావాలని పోలీసులను సజ్జల ఆదేశించడంలో ఆంతర్యమేమి టో అర్థం కావడం లేదన్నారు.

### పోలీసు కమిషనర్, ఐపీఎస్ పాత్రపై అనుమానాలు

పోలీసు కమిషనర్ రాణా అంతగా స్పందించి చిన్న కేసులో ముద్దాయి అయిన ఆమెను విమానంలో ముంబాయి వెళ్లి అరెస్టు చేసి తీసుకుని రావలసిన అవసరం లేదని వర్ల తెలిపా రు. ఈ కేసు విచారణ ప్రత్యేక టీం ఐపీఎస్ అధికారి విశాల్ గన్ని విమానంలో ఆ నటి వద్దకు వెళ్లడంలో ఏదో మతలబు దాగుందని అనుమానం వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచే కేసులో సజ్జల ఎంట్రీ ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొవ్వలో సంఘటన జరిగితే ఇబ్రహింపట్నంలో కేసు రిజిష్టర్ చేయడం వింతగా ఉందని తెలిపారు. ఇదంతా సజ్జల హనీ ట్రాప్ అని పలువురు పేర్కొంటున్నారు. కానిస్టేబుల్, ఏఎస్ఐతో కానిచ్చే పనిని ఫ్లైట్‌లో ముంబాయి వెళ్లి ఐపీఎస్ అధికారులు నటిని విజయవాడకు తీసుకొచ్చి విచారిం చాల్సిన అవసరం లేదు. ఈ బూతు బాగోతానికి సజ్జల కెప్టెన్ అనే అనుమానానికి తావిస్తోం దని వ్యాఖ్యానించారు. రాణా ఎందుకింత చొరవ తీసుకుని విమానంలో తన టీంను విజ యవాడ నుంచి ముంబాయికి పంపి ప్రజాధనాన్ని వృథా చేశారు. ఇలా వ్యవహరించిన ఆనాటి రాష్ట్ర పోలీసులు పోలీసులా? లేక సజ్జల తాబేదారులా? మహిళా లోకాన్ని భయ భ్రాంతులకు గురిచేసిన ఈ కేసును ప్రస్తుత ప్రభుత్వం క్షుణ్ణంగా విచారించాలని కోరారు.

### జగన్‌రెడ్డి బాగోతం రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలి

దిగజారిన పోలీసు వ్యవస్థ మళ్లీ యథాస్థితికి రావాలంటే అధికారులంతా కలిసి చాలా కష్టపడాల్సిన అవసరం ఉంది. వెంటనే ఈ కేసుపై సిన్సియర్ ఆఫీసర్, సీనియర్ పోలీసు అధికారులతో సమీక్ష జరపాలని కోరారు. జగన్ ప్రభుత్వ బాగోతం రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలన్నారు. మొవ్వ వైసీపీ నాయకుడు, సినీనటిల బాగోతంలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో సునిశితంగా దర్యాప్తు జరగాలని కోరారు. మహిళా కమిషన్ అధ్యక్షురాలు మౌనంగా ఉండడంలో అర్థం లేదని, నోరు విప్పి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధనాన్ని విమానాల ద్వారా ఖర్చు పెట్టించిన కమిషనర్ నుంచి డబ్బు వసూలు చేయాలని కోరారు.

### ప్రత్యేక విమానం, ప్రత్యేక టీం హంగామా అవసరమా?

చంద్రబాబు పరిపాలనలో పాత్రికేయులకు స్వేచ్ఛ ఉంది.. నిజాలను నిర్భయంగా రాయ వచ్చు. వైసీపీ హయాంలో జీవో 1ను తీసుకొచ్చి వారిని ఇబ్బంది పెట్టిన జగన్‌రెడ్డి రామో జీరావునే అరెస్టు చేయడానికి సిద్ధపడ్డాదన్నారు. విశాల్ గున్ని, డీసీపీ, ఏసీపీ, సీఐలు ఇం తమంది ముంబాయికి ఆ సినీనటి కోసం వెళ్లి కాలాన్ని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవసరమా? కసబ్, బిల్ లాడెన్‌ను పట్టుకోవడానికి వెళ్లినట్లు ప్రత్యేక టీం, ప్రత్యేక విమానం ఎందుకు? ఒక సాధారణ సినీనటిని పిలుచుకురావడానికి ఇంత హంగామా అవసరం లేదు..అంతర్జాతీయ క్రిమినల్స్‌ను పట్టుకోవడానికి కూడా ఇంత హంగామా చేయరు. ఒక అమాయక మహిళను తీసుకురావడానికి ఇంతమంది వెళ్లారంటే ఆలో చించాల్సిన విషయమేనని అనుమానం వ్యక్తం చేశారు. ఆదేశించిన అధికారికి, వెళ్లే అధికా రికి మతి స్థిమితం లేదనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పోలీసులు ఇది మా వ్యవస్థ కాదు సార్, ఇది జగన్మోహన్ రెడ్డి వ్యవస్థ సార్ అని చెప్పుకోవాల్సిన ఖర్మ పోలీసులకు పట్టిందని, చంద్రబాబు ఇటువంటి వ్యవహారాలు చచ్చినా ఒప్పుకోరని స్పష్టం చేశారు.

### వైసీపీ బూతు బాగోతాలన్నీ బయటకు రావాలి

వైసీపీ బూతు బాగోతాలు బయటకు రావాల్సిన అవసరం ఉంది.. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో సునిశితంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు కమిషనర్ పాత్ర ఏమిటో బయటకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మహిళను విమానంలో ముంబాయికి వెళ్లి పట్టుకొస్తే మహిళా కమిషనర్ వైసీపీ పట్ల పక్షపాతంతో వదిలేశారు. మహిళా సంఘాలు కూడా మొవ్వ వైసీపీ నాయకుడి బాగోతం గురించి నిలదీ యాలని సూచించారు. సజ్జల పాత్రపై కూడా ప్రశ్నించాలన్నారు. అసలాయనకు కూడా ఈ విషయం తెలుసో లేదో మహిళా సంఘాలు అడగాలని సూచించారు. సినీ నటి ఫిర్యాదు చేయాలి..మొవ్వకు చెందిన వైసీపీ నాయకుడిని అరెస్టు చేయాలి. ఇలా చేయాల్సింది పోయి కథ అడ్డం తిరిగింది. సీరియస్ కేసైన సినీనటి, మొవ్వ వైసీపీ నాయకుల కేసును విచా రణకు ఆదేశించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

# టీడీపీతోనే కౌలు రైతులకు న్యాయం

- అధికారం పోయినా ఫేక్ ప్రచారాన్నే నమ్ముకున్న జగన్‌రెడ్డి
- కౌలు రైతుల ముసుగులో దోపిడీకి స్కెచ్ అంటూ సాక్షిలో తప్పుడు కథనాలు
- బడుగువర్గాల కౌలురైతులకు మేలు జరగటం జగన్‌రెడ్డికి ఇష్టం లేదా
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై ఎందుకంత ద్వేషం



ఆధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి ప్రసంగం మొదలు పెడితే చాలు తమది రైతు సంక్షేమ ప్రభుత్వ మంటూ అబద్ధాలను వల్లె వేసేవాడు. ఇప్పుడు అధికా రం పోయినా అబద్ధాలతో తన బ్లూ మీడియాలో తప్పుడు కథనాలను వండివారుస్తూ, ఫేక్ ప్రచారంలో తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నాడు. అందులో భాగంగానే మంగళవారం (27.08.2024) సాక్షి దినపత్రికలో కౌలు రైతుల ముసుగులో దోపిడీకి స్కెచ్ అనే శీర్షికతో తప్పుడు వార్తను ప్రచురించారు. కౌలు రైతుల ముసుగులో టీడీపీ నేతలు లబ్ధి పొందేం దుకు ప్రయత్నిస్తున్నారనేది ఆ కథనం సారాంశం. వాస్త వానికి నిజమైన కౌలు రైతులకు మేలు జరిగిందంటే అది టీడీపీ హయాంలోనే.

రాష్ట్రంలో 2017-18లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అగ్రికల్చర్ వెబ్‌సైట్‌లో 15.26 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం కేవలం 5.22 లక్షల మంది కౌలు రైతులుగా గుర్తించి వారికి సీసీఆర్సీ (పంట హక్కు సాగుదారుల పత్రం) పత్రాలు అందచేసింది. ఆర్‌బీకేలకు వెళ్తే.. అక్కడ సీసీ ఆర్సీ కార్డు ఇస్తారన్న జగన్ హామీ నీటి మీద రాతే అయింది. దీని కారణంగా 10లక్షల మంది కౌలు రైతులు నష్టపోయారు. ఈ లెక్కన గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కౌలు రైతులకు రూ.9,639 కోట్లు ఎగ్గొ ట్టింది. కౌలు రైతు ఆత్మహత్యల్లో వైసీపీ పాలనలో దేశం లోనే రాష్ట్రం 3స్థానంలో ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 2019లో 1918 మంది రైతులు, 2020లో 889 మంది రైతులు ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే. కానీ దాదాపు 4500 పై చిలుకు ఆత్మహత్య చేసుకుని చనిపోయారని అంచ నా. ఆత్మహత్య చేసుకున్న రైతులకు, కౌలు రైతులకు రూ.7 లక్షలు నష్ట పరిహారం ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకున్న జగన్ రెడ్డి తన హయాంలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో లెక్కలు తీస్తే అయన బండారం బయటపడుతుంది.

### టీడీపీ హయాంలో కౌలు రైతులకు మేలు

2014-19 మధ్య టీడీపీ హయాంలో 58 లక్షల మంది రైతులకు రూ 15,279 కోట్ల మేర రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కింది. కౌలు రైతుల కోసం టీడీపీ ప్రభుత్వం 2016లో కౌలు రైతు చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం.. కౌలు రైతులకు సీసీఆర్సీ (పంటహక్కు సాగుదారు పత్రం) కార్డు ఇస్తారు. సీసీఆర్సీ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటివి అన్నీ అందుతాయి. ఈ చట్టం ద్వారా 2019 వరకు కౌలు రైతులు తమ దగ్గర ఉన్న అర్హత పత్రాలతో నేరుగానే నష్ట పరిహారం, రుణం పొందేవారు.

### నీరుగార్చిన జగన్‌రెడ్డి

కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడంతో ఆ చట్టాన్ని నీరుగార్చారు. టీడీపీ హయాంలో ఉన్న కౌలు రైతు చట్టాన్ని రద్దు చేస్తూ 2019 సెప్టెంబర్ 23 న జీఓ 410 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం ఎవరైతే కౌలు రైతులు ఉంటారో వారంతా భూమి యజమానుల నుంచి కౌలు ఒప్పంద పత్రాలు పొందాలి. అలాంటి వారికే రుణ అర్హత అంటూ వైసీపీ ప్రభుత్వం నిర్దేశించింది. ఈ సవరణతో కౌలు రైతుల రూపే మారింది. భూమి యజమానులు కౌలు ఒప్పంద ప్రతాలను జారీ చేయకపోవడం వల్ల లక్షల మంది కౌలు రైతులు నష్టపోయారు. దీని వల్ల విపత్తు సమయాల్లో పంట నష్టపరిహారం భూమి యజమానుల ఖాతాల్లోనే జమయ్యింది. ఆఖరుకి ధాన్యం కొనుగోళ్లు, విత్తనాల సబ్సిడీ విషయంలోనూ కౌలు రైతులకు అన్యాయమే జరిగింది.

### కౌలు రైతులపై అంత పగ ఎందుకు?

ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత ఎన్నికల హామీ ప్రకారం 2016లో టీడీపీ ప్రభుత్వం కౌలు రైతుల కోసం తెచ్చిన చట్టాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ చట్టం ద్వారా పంట రుణాల విషయంలో పెత్తందారుల (భూయాజమాని)కు కాకుండా నిజమైన కౌలు రైతులకు న్యాయం జరుగుతుంది. భూమి యజమానుల నుంచి కౌలు ఒప్పంద పత్రాలు పొందాల్సిన అవసరం లేదు. దీని ద్వారా రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరుగుతుంది. వాస్తవంగా సాగు చేసే రైతుకు అధిక ప్రాధాన్యత దక్కుతోంది. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే 8.50 లక్షల కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు చేశారు. రాష్ట్రంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే కౌలు రైతులుగా ఉన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఆ వర్గాల రైతులకు అందడం జగన్ రెడ్డికి ఇష్టం లేదా? పంట రుణాలు, విపత్తుల సమయంలో పరిహారం భూ యజమానులకు కాకుండా బలహీన వర్గాలకు చెందిన కౌలు రైతులకు అందడం జగన్‌రెడ్డి సహించలేక పోతున్నారా? అందుకే తన సొంత మీడియాలో కౌలు రైతులపై ఫేక్ కథనాలు ప్రచారం చేస్తున్నారా? బడుగువర్గాల కౌలు రైతులపై అంత ద్వేషం, పగ ఎందుకు? దీనికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

- ఎం.ఎలీషా

## సీజనల్ వ్యాధులు, విషజ్వరాలపై నిపుణుల కమిటీ

# డెంగ్యూ, మలేరియా, గున్యాతో ఎవరి ప్రాణాలు పోకూడదు

- వైద్య, మున్సిపల్, పీఆర్ అధికారుల సమన్వయం అవసరం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు కీలకపాత్ర పోషించాలి
- కలెక్టర్లు వారానికోసారి వ్యాధులపై సమీక్షించాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం





అమరావతి(చైతన్యరథం): సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వ్యాధుల నియంత్రణకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం సీజనల్ వ్యాధులపై మంత్రి లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డెంగ్యూ, గున్యా, మలేరియాతో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నారు. జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమీక్షించాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కేసులను గుర్తించడం, రిఫర్ చేయడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం, ఆన్‌లైన్ రిపోర్టింగ్ చేయడం వంటి పనులను నిపుణుల కమిటీ చేపడుతుందన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరి కిరణ్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో పంచాయతీరాజ్ కమిషనర్, మున్సిపల్ శాఖ కమిషనర్, ఐటీడీఏ పాడేరు పీఓ, మైక్రోబయాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ఎక్స్‌పర్ట్, మరో ఇద్దరు వైద్యనిపుణులు సభ్యులుగా, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, వ్యాధులు ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు ప్రారంభమైన నాటి నుంచి సీజనల్ వ్యాధులు ప్రబలే రెండు మూడు నెలల పాటు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించినప్పుడు వార్డుల్లో జ్వర పీడితులుండడం గమనించినట్టు తెలిపారు. విషజ్వరాలను కట్టడి చేయాలని, కేసులు వచ్చిన వెంటనే వైద్యఆరోగ్య శాఖాధికారులు జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. గుర్తించలేని జ్వరాలొస్తున్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందని, ఏం చేయగలిగితే వీటిని నియంత్రించగలమన్న దానిపై దృష్టి సారించాలని సూచించారు. అన్ని సబ్ సంటర్లు, పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల పరిధిలో జ్వరాలను ప్రతిరోజూ రిపోర్టు చేయాలని ఆదేశించారు. కిందిస్థాయి సిబ్బంది కేసులను గుర్తించిన వెంటనే పరీక్ష చేసి ల్యాబ్‌లకు పంపించాలని సూచించారు. పారిశుధ్యం, ఇళ్లల్లో ఫాగింగ్ వంటి విషయాల్లో స్థానిక ప్రజాప్రతి నిధుల సహాయాన్ని తీసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాదికి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పలు మార్లు సమీక్షించినా పెద్దగా పురోగతి కనిపించలేదని మంత్రి ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేశారుఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు, సెక్రటరీ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ బి.సుబ్రహ్మణ్యేశ్వరి పాల్గొన్నారు.

## భూకబ్జాల ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

- ఏపీ ఒలింపిక్ అసోసియేషన్‌ను ప్రక్షాళన చేస్తాం
- అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



మంగళగిరి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో ప్రతి జిల్లాలో వైసీపీ నాయకుల భూ కబ్జాలకు పాల్పడ్డారని వాటిపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయటానికి ప్రజలు వస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం వినతుల స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మాజీ మంత్రి జోగి రమేష్, ఇతర మాజీ వైసీపీ ఎమ్మెల్యేల అధ్వర్యంలో దేవా దాయ భూములే కాదు అగ్రిగోల్డ్ భూములు కూడా కబ్జా చేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో ప్రతి జిల్లాలో ఒక మంత్రి ఆధ్వర్యంలో వైసీపీ బడా నాయకుల సహకారంతో భూదోపిడీ జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో భారీగా భూ దోపిడీ జరిగిందని తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి వచ్చే ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో సమష్టిగా కృషి చేసామన్నారు. కృష్ణా జిల్లా, గుం టూరు జిల్లాల నుంచి వచ్చే ఫిర్యాదుల ఒత్తిడి కేంద్ర కార్యాలయంపై పడకుండా పరిష్కరిస్తామని తెలిపారు.

### త్వరలోనే ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ప్రక్షాళన

గత ప్రభుత్వం ఏపీ ఒలింపిక్ అసోసియేషన్‌ను కూడా కబ్జా చేసిందన్నారు. అసో యేషన్‌లో 34 ఫెడరేషన్స్ ఉంటే అన్నీ దొంగ రిజిస్ట్రేషన్లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ అసోసియేషన్ అక్రమాల్లో వైసీపీ నేత ప్రమేయం ఉందన్నారు. దొంగ రిజిస్ట్రేష న్‌లతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరంగా శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఏపీ ఒలింపిక్ అసోసి యేషన్‌ను ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. క్రీడల్లో ఎక్కడా రాజకీయాలకు చోటు లేకుండా రాష్ట్రంలో క్రీడాభివృద్ధి చేయటమే ముఖ్యమంత్రి చంద్ర బాబు లక్ష్యమని, రాష్ట్రంలో జాతీయ క్రీడలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రైతుకు అండగా కూటమి ప్రభుత్వం





- తూనికలు, ధరల్లో తేడాలుంటే ఉపేక్షించేది లేదు
- తయారీదారులు, డీలర్లు కొత్త చట్టాలు తెలుసుకోవాలి
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం
- ఎరువుల తయారీదారులు, డీలర్లతో సమావేశం

విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో రైతును ఆదుకునేందుకు అంకితభావంతో పనిచేస్తుందని, రైతుకు భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెలుతుందని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం సాయం త్రం తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో విజయవాడ పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల తయారీదారులు, డీలర్ల తో సమీక్ష నిర్వహించారు. యూరియా, డీఏపీ, ఎరువులు, పురుగుమందుల అమ్మకాల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కొలతలు, ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. రైతు మోసపోకుండా చూసుకో వాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బరువు, ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ జనవరి నుంచి అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధాన్యం సేకరణ దగ్గర నుంచి కనీస మద్దతు ధర అందించే విధంగా ఈ ఖరీఫ్ సమయానికి సిద్ధం అవుతున్నామని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ నిర్వహించిన తనిఖీల్లో యూరి యా, డీఏపీ ధరలు, కొలతల్లో తేడాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు ఇబ్బంది కలుగుతున్న విషయం దృష్టికి వచ్చిందన్నారు. కొన్ని చోట్ల దుకాణాల వద్ద ఎమ్మార్పీని రౌండ్ ఫిగర్ చేసి అమ్ముతున్నారు.. ఎంఆర్పీ కంటే ఎక్కువ ధర తీసుకోవడం అంటే మోసం చేస్తున్నారన్న భావన రైతుల్లో కలుగుతుందన్నారు.

### కొలతల్లో తేడాలుంటే ఉపేక్షించేది లేదు

తూనికలు, కొలతల శాఖ నుంచి ఇటీవల క్షేత్ర స్థాయిలో చేపట్టిన తనిఖీల్లో రాష్ట్రవ్యాప్తంగా 252 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. రైతును ఇబ్బంది పెట్టే విధంగా కొలతల్లో తేడాలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు మరికొన్ని అధిక ధరల వసూళ్లకు సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు.

రవాణాలో బరువు తగ్గితే ఉన్న కొలత లెక్క కట్టి దాని మేరకే ధర చెల్లించే ఏర్పాటు చేయాలని, ఎక్కడా రైతుకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనను తయారీదారులు కచ్చితంగా అమలు చేయాలన్నారు. తయారీదారులు, డీలర్లకు కొత్త చట్టాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదన్నారు. ఖరీఫ్ సమయానికి మీ నుంచి సహకారం అవసరమని, ఉద్దేశపూర్వకంగా ఎవరి మీదా కేసులు పెట్టమని, ప్రభుత్వపరంగా చట్టానికి లోబడి ముందుకు వెళతామని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ బి.రామ్‌కుమార్ తూనికలు, కొలతల శాఖలో కొత్తగా వచ్చిన చట్టాలు, నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# చంద్రబాబు సీఎం కావడంతో ఏపీ ఇమేజ్ పెరుగుతోంది

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



అమరావతి: ఇటీవలి ఎన్నికల్లో ప్రజల తీర్పును వైసీపీ వక్రీకరిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. 11 సీట్లకే పరిమితమైనా ఆ పార్టీలో ఇంకా మార్పు రాలేదని దీన్ని బట్టే అర్థమవుతోందని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాన్యుడికి ప్రభుత్వం అండగా ఉంటుందనే ధైర్యం కల్పించేందుకే సెప్టెంబర్ 1 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం అయ్యారని తెలిసి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి చెప్పారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత జాతీయ స్థాయిలో ఏపీ ఇమేజ్ పెరుగుతోంది. నాయకులు-ప్రజలకు అనుసంధానం కొనసాగేలా ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్ సత్ఫలితాలు ఇస్తోంది. నిత్యం ప్రజలతో మమేకమై ఉండేందుకే ప్రజా సమస్యలు స్వయంగా స్వీకరించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చడంతోపాటు సమస్యలు పరిష్కరిస్తున్నామని రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ఇటీవల జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోందని, నివేదిక అందిన తర్వాతే దానిపై మాట్లాడతానని చెప్పారు. ఎయిర్ క్రాష్ ప్రమాదాలకు సంబంధించి విమానయాన శాఖలో విచారణ నిమిత్తం ప్రత్యేక దర్యాప్తు సంస్థ ఉందన్నారు.

# భద్రత పెంచి రక్షణ కల్పిస్తాం

- వైద్యులకు హెూంమంత్రి అనిత హామీ



అమరావతి(చైతన్యరథం): ఆసుపత్రుల్లో విధి నిర్వహణలో ఉన్న సమయంలో తగు భద్రత కల్పించాలంటూ వైద్యుల బృందం మంగళవారం సచివాలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను కలిసి విజ్ఞప్తి చేసింది. తమకు తగిన భద్రత కలిపించాలని, ప్రత్యేకంగా రాత్రి వేళల్లో లేడీ డాక్టర్స్ పరిస్థితి దారుణంగా ఉంటోందని తెలిపింది. వైద్యుల వినతిపై హెూం మంత్రి స్పందిస్తూ తమ ప్రభుత్వం మహిళలకు తగిన భద్రత కలిపిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రుల్లో సెక్యూరిటీ పెంచి తగిన రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు..

# ఐదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు పెట్టారు

- కడప ఎస్పీకి దస్తగిరి ఫిర్యాదు



కడప: ఐదేళ్ల పాటు వైఎస్ జగన్, భారతి, అవినాష్‌రెడ్డి తనను ఎన్నో ఇబ్బందులు పెట్టారని మాజీమంత్రి వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కడపలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పైవారి ఆదేశాలతో ఆ కేసు నిందితులు భాస్కరరెడ్డి, శివశంకర్‌రెడ్డి నన్ను ఇబ్బందులకు గురి చేశారు. వైసీపీ హయాంలో పోలీసులు కట్టు బానిసలుగా పనిచేశారు. జైల్లో అధికారులు నన్ను హింసించారు. వైసీపీ నేతలకు కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ తొత్తుగా పనిచేశారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి జైల్లోనే నన్ను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారు. వివేకా హత్య కేసులో రాజీ కావాలని డబ్బు ఆశ చూపారు. చైతన్యరెడ్డి మాట వినకపోవడంతో జైల్లో నన్ను హింసించారు. నేను జైల్లో ఉన్న సమయంలో సీసీ ఫుటేజీని తొలగించారు. నాటి ఘటనలపై విచారణ చేయాలని ఎస్పీ, సీబీఐని కోరుతున్నా. తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడాల్సిందనని దస్తగిరి అన్నారు.

# ఏడేళ్లవుతున్నా న్యాయం జరగలేదు

- హెూంమంత్రిని కలిసిన సుగాలి ప్రీతి తల్లి



అమరావతి(చైతన్యరథం): కర్నూలు జిల్లాలో ఏడేళ్ల కిందట అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విద్యార్థిని సుగాలి ప్రీతి తల్లి పార్వతీ దేవి మంగళవారం సచివాలయంలో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితను కలిసింది. తన బిడ్డ చనిపోయి ఏడేళ్లవుతున్నా ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేసింది.

ఏడేళ్ల కిందట కర్నూలులోని ఓ ప్రైవేటు స్కూల్లో పదో తరగతి విద్యార్థిని సుగాలి ప్రీతి ఫ్యాన్‌కు ఉరేసుకున్న స్థితిలో విగతజీవురాలిగా దర్శనమిచ్చింది. సుగాలి ప్రీతి ఉరేసుకుని చనిపోయిందని స్కూల్ యాజమాన్యం పేర్కొనగా... స్కూల్ కరస్పాండెంట్ కుమారులు అత్యాచారం చేసి చంపేశారని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ కేసు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సుగాలి ప్రీతి వ్యవహారంపై పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ప్రతిపక్షంలో ఉండగా భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో, సుగాలి ప్రీతి తల్లి పార్వతీదేవి అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ హెూంమంత్రి అనితను కలిశారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయం పట్ల వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... న్యాయం కోసం ఏడేళ్లుగా తిరుగుతున్నామని ఆమె ఆక్రోశించారు. పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీతో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని అన్నారు. సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని పార్వతీదేవి వెల్లడించారు. సీబీఐ విచారణ ప్రారంభం కాకపోవడంతో ఢిల్లీ కూడా వెళ్లామని తెలిపారు. ఆ జీవో టిష్యూ పేపర్ తో సమానమని ఢిల్లీలో అధికారులు చెప్పడం తమను మరింత కుంగిపోయేలా చేసిందని వాపోయారు. గత ప్రభుత్వం ఫేక్ జీవోలతో తమను మోసం చేసిందని అన్నారు. సీఎస్ గా పనిచేసిన జవహర్ రెడ్డి కూడా తమకు అన్యాయం చేశారని పార్వతీదేవి వ్యాఖ్యానించారు. తాజాగా, ఈ కేసును సీఐడీకి అప్పగిస్తామని హెూంమంత్రి అనిత చెప్పారని, ఈ కేసును సీఐడీ చీఫ్ రవిశంకర్ స్వయంగా విచారిస్తారని హామీ ఇచ్చారని వివరించారు.

కాగా ఈ కేసు విచారణను సీఐడీకి అప్పగిస్తామని చెప్పిన హెూం మంత్రి అనిత, విచారణ వేగవంతంగా చేయాలని సీఐడీ అధికారులను ఆదేశించారు.

# వైసీపీ పాలనలో వ్యవస్థల విధ్వంసం

- యథేచ్ఛగా ప్రభుత్వ భూముల ఆక్రమణ
- కబ్జాదారులు స్వచ్ఛందంగా తిరిగి అప్పగించాలి
- లేకుంటే ప్రభుత్వం పరంగా చర్యలు
- మంత్రి నారాయణ హెచ్చరిక



విశాఖపట్నం: ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలూ నాశనమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ ఆరోపించారు. నాటి సీఎం జగన్‌రెడ్డి ఇంటికే పరిమితం కావడంతో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. విశాఖపట్నంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం మంత్రి నారాయణ పరిశీలించారు. అక్కడ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ భూములను, పార్కులను ఆక్రమించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వాళ్ళు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములను అప్పగించాలని సూచించారు. లేదంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా తరహాలో మన రాష్ట్రంలో కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే నెల 13న రాష్ట్రవ్యాప్తంగా మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని, వాటి విషయంలో ఏం చేయాలనే దానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వివరించారు.

ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదే విధానంపై అధ్యయనం చేసి ఇక్కడా అమలు చేస్తాం. గత ఐదేళ్లలో ఒక్క మంత్రి కూడా ఈ ప్లాంట్ కు రాలేదు. 2023లో రూ.450 కోట్ల నిధులు వస్తే వాటినీ పక్కదారి పట్టించారు. సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఆ డబ్బు మున్సిపల్ శాఖకు ఇచ్చారు. రాష్ట్రంలో జరిగిన టీడీఆర్ కుంభకోణాలపై వచ్చే నెల చివరికి స్పష్టత వస్తుందని మంత్రి నారాయణ అన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు, జీవనోపాధి పెంపునకు చర్యలు

- ❑ సెర్ప్ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం
- ❑ గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష
- ❑ స్వయం సహాయక సంఘాలను స్వయం ఉత్పత్తి కేంద్రాలుగా మార్చాలని సూచన



అమరావతి(చైతన్యరథం): ప్రజల జీవన ప్రమాణాలు, జీవనోపాధి అవకాశాలు పెంచే దిశగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ పనితీరుపై అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను స్వయం ఉత్పత్తి కేంద్రాలుగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత 100 రోజుల్లో సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలు, అందులో ఏ మేరకు ఫలితాలు సాధించారనే విషయమై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖలో ప్రస్తుతం కొనసాగుతున్న పథకాల అమలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. తొంభై లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో యాభై ఐదు లక్షల మంది లక్ష కన్నా అదనపు ఆదాయం కలిగి ఉన్నారని, మిగిలిన ముప్పై ఐదు లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్ష కన్నా ఎక్కువ ఆదాయం సాధించేందుకు లక్‌పతి స్కీం కింద అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ఇప్పుడు 144 రకాల ఉత్పత్తులను 98 గ్రూపుల వారు తయారు చేస్తున్నారని, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి సూచించారు. రాష్ట్రస్థాయిలో పది స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాయికి తీసుకెళ్లాలని, మరో వంద సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాయిలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సెర్ప్ సీఈఓ వీర పాండ్యన్, పలువురు సెర్ప్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం



# వ్యవస్థలను గాడిలో పెడుతున్న చంద్రబాబు

◆రాష్ట్రాన్ని అరాచకం నుండి అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం

◆వైసీపీ భూ బాధితులకు న్యాయం చేయడం కోసమే రెవెన్యూ సదస్సులు

◆నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ హయాంలో అస్తవ్యస్తమైన వ్యవస్థలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారని, రాష్ట్రాన్ని అరాచకం నుంచి అభివృద్ధి వైపు కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. వైసీపీ భూ బాధితులకు న్యాయం చేయడం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు పెద్దఎత్తున భూదందాలకు పాల్పడ్డారని, బెదిరించి పేదల భూములు లాక్కున్నారని మండిపడ్డారు. వీటన్నిటి పర్యవసానంగా ప్రజలు వైసీపీని ఓడించి, గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో కూటమికి పట్టం కట్టారని అన్నారు. ప్రజలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను గత ప్రభుత్వం కాలరాయగా, నేడు కూటమి ప్రభుత్వం వారి హక్కులను కాపాడుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ 75 రోజులలోనే, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజక్టు తదితర పనులు తిరిగి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగస్తులకు, పెన్షన్‌దారులకు ఒకటో తేదీన జీతాలు,పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీతో శాసనసభ్యురాలిగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ప్రజల రుణం తీర్చుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని క్లీన్ కోవూరుగా తీర్చిదిద్దడం కోసం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వారి సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని చేజర్ల తెలిపారు.

# అన్ని పాఠశాలల్లో క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి

◆టీడీపీ ఎమ్మెల్యే నసీర్ సూచన

గుంటూరు (చైతన్యరథం): అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడల ద్వారా పిల్లలు మరింత చురుగ్గా చదువుల్లో రాణిస్తారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం బిఆర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యాడ్మింటన్ పోటీలను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... హాకీ క్రీడలో దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థాయిలో నిలిపిన ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, తల్లిదండ్రుల విద్యార్థులకు చదువుల్లో ర్యాంకులతో పాటు క్రీడల్లోనూ మంచి నైపుణ్యత ఉండాలని కోరుకోవాలన్నారు. విద్యార్థులు ఏదో ఒక క్రీడలో రాణించే విధంగా తగిన శిక్షణ అందించాలని, వారే రేపటి రాష్ట్రానికి దేశానికి పేరు తెచ్చే క్రీడాకారులుగా నిలుస్తారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించి మన రాష్ట్రానికి పేరు



తెచ్చిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ లు మన జిల్లాలో సబ్ కలెక్టర్ స్థాయి ఉద్యోగాలను సాధించారని ఎమ్మెల్యే నసీర్ గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో బిఆర్ స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేసి క్రీడలను మరింత ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్ , మీరావలి, డీఎస్ఓ నరసింహారెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్,రియాజ్,ఏల్చూరి కిరణ్,వంగర ఏడుకొండలు, ఐల శీను, కలాం తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి రామ్మోహన్‌కు ఆళ్ళ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ భారతదేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్కు కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్నారని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. మంగళవారం ఉదయం మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగానికి విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజారపు రామ్మోహన్నాయుడును సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# గోవిందా.. గోవిందా!

◆నారాయణ గెలుపు కోసం శ్రీవారికి మొక్కు

◆గెలిచి, మంత్రి అయ్యాక మొక్కు తీర్చుకున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

◆కాలినడకన తిరుమలకు మంత్రి నారాయణ కుమార్తె సింధూర

తిరుపతి (చైతన్యరథం): 2024 సార్వత్రిక ఎన్నికల్లో... నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొంగూరు నారాయణ గెలుపు కోసం టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరంతరం శ్రమించారు. ఆయన భారీ మెజార్టీతో గెలిస్తే తిరుమల కొండకు వచ్చి మొక్కు తీర్చుకుంటామని.. ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామికి వారంతా మొక్కుకున్నారు. ఎన్నికల్లో 70 వేలకు పైగా మెజార్టీతో గెలవడంతో... టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో... స్థానిక 47వ డివిజన్ నాయకులు ధర్మవరపు గణేష్‌తోపాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు మంగళవారం అలిపిరి నుంచి తిరుమల వరకు కాలినడకన తిరుమలకు బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె.. పొంగూరు సింధూర కూడా ఉన్నారు. ఆమె పర్యవేక్షణలోనే వారంతా భక్తి శ్రద్ధలతో... కాలి నడకన గోవింద నామాల స్మరణలతో... సంతోషంగా వెళ్లారు. గురువారం ఉదయం తిరుమల వెంకటేశ్వరస్వామి వారి సేవలో పాల్గొననున్నారు.






# బెయిల్‌పై ఉన్న జగన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి

◆టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్

కర్నూలు (చైతన్యరథం): లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి బెయిల్‌పై బయట తిరుగుతున్న జగన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాష్ట్రాన్ని సమూలంగా దోచేసి 16 నెలలు జైల్లో గడిపిన జగన్ రెడ్డి... వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలిచ్చి, మోసగించి 2019లో అధికారంలోకి వచ్చి ప్రతి వ్యవస్థను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి లాంటి ఆర్థిక ఉగ్రవాది ప్రజల మధ్యన ఉంటే మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సీబీఐ కేసులలో నిందితుడుగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని సీబీఐ, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న చంద్రబాబుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆పారిశుధ్యంపై అధికారులు దృష్టిసారించాలి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. మంగళవారం కాకానినగర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యర్థాలను రహదారులపై నిల్వ చేయకుండా వాహనాల్లో వేరే ప్రాంతాలకు తరలించాలన్నారు. కాలువల్లో దోమలు నివారణ మందు పిచికారీ చేయాలన్నారు. వ్యాధుల సీజన్‌గా పిలవబడే కాలంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రోజూ పారిశుధ్య పనులు నిర్వహించడంతోపాటు వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించి ఆ



ప్రాంతంలో శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వాతావరణం, పరిసరాల పరిశుభ్ర, వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. దాంతోపాటు ప్రతి రోజు కాలువల్లో మురుగు తొలగింపు, తడి చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. ఖాళీ ప్రదేశాలు, కాలువల్లో మురుగునీటిపై వ్యాపించే దోమలను లార్వా దశలోనే అంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దోమలను అంతం చేసేందుకు ఎబెట్, పైరిథ్రిమ్, మలాథియన్‌తో స్ప్రే, ఫాగింగ్ చేయాలన్నారు. వాటితోపాటు ప్రతి వీధిలోనూ చెత్తను తొలగించిన పిదప బ్లీచింగ్ చల్లి, పరిశుభ్రమైన వాతావరణం కనిపించేలా చూడాలన్నారు.

# వేణుస్వామి నకిలీ జ్యోతిష్యుడు.. నమ్మి మోసపోవద్దు

- ఆయన బ్రాహ్మణుడే కాదు
- ఆయన ఓ డ్రగ్ బ్రోకర్ అనే అనుమానం
- బ్రాహ్మణ వేషధారణ తీయకపోతే తీవ్ర పరిణామాలు
- హెచ్చరించిన రాష్ట్ర బ్రాహ్మణ చైతన్యవేదిక



గుంటూరు (చైతన్యరథం): పరాంకుశం వేణు అలియాస్ వేణుస్వామి నకిలీ జ్యోతిష్యుడు అని, అతడిని నమ్మి మోసపోవద్దని, అతను బ్రాహ్మణ జాతిలోనే జన్మించలేదని రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ వ్యాఖ్యానించారు. ఆయన ఓ డ్రగ్ బ్రోకర్ అనే అనుమానం తమకు ఉందని, జ్యోతిష్యం పేరుతో చేసిన తప్పుడు పనుల నుంచి బయటపడేందుకు బ్రాహ్మణ కులాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. జాతకాల పేరుతో ప్రజల్ని మాయ చేస్తున్న వేణు తాను ధరించిన బ్రాహ్మణ వేషధారణ తీయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశలో సిరిపురపు శ్రీధర్ శర్మ మాట్లాడుతూ, నకిలీ జ్యోతిష్యుడు వేణు స్వామి, అతని భార్య శ్రీవాణి తప్పుడు పనులు చేస్తూ బ్రాహ్మణ సంస్కృతి సాంప్రదాయాలను మంటగలిగే విధంగా సభ్యసమాజంలో ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. బ్రాహ్మణ కట్టు, బొట్టుతో సినీ ఇండస్ట్రీ వారిని, రాజకీయ నాయకుల్ని, మీడియా చానల్స్ వారిని, ప్రజలను మోసం చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వేణు స్వామి బ్రాహ్మణుల కులంలో ఉన్న ఏ శాఖకు కూడా సంబంధించిన వ్యక్తి కాదన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన చాత్తాద శ్రీ వైష్ణవుల కులానికి సంబంధించినవాడని విచారణ చేస్తే ఆ కులానికి చెందిన వ్యక్తి కూడా కాదని తెలిసిందన్నారు. అతను ఏ కులానికి చెందిన వ్యక్తినో బహిరంగంగా ప్రజల ముందు తెలియజేయాలని లేనిపక్షంలో బ్రాహ్మణ వేషధారణ తీసివేయాలని డిమాండ్ చేశారు. డబ్బుకు ఆశపడి సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వామాచార పద్ధతుల్లో యోని పూజల పేరుతో మహిళలను, చిన్నపిల్లల్ని హెూమాల దగ్గర, అలానే జీవబలుల కార్యక్రమాల పేరుతో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నాడని మండిపడ్డారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జ్యోతిష్యం పేరుతో తప్పుడు జ్యోతిష్యాలు చెబుతూ సమస్యల మీద వచ్చిన వారిని భయపెడుతూ ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాడని, జ్యోతిష్యం పేరుతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాడని అన్నారు. వేణుస్వామిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఎవరు నమ్మవద్దని, అతని మోసాలకు గురి కావద్దని శ్రీధర్ పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జ్యోతిష్యం పేరుతో ఆర్థికంగా, శారీరకంగా, సామాజికంగా నష్టపోయిన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయాలన్నారు. వేణుస్వామి మత్తు పదార్థాల బ్రోకర్‌గా చలామణి అవుతున్నాడేమోనని తమకు అనుమానం ఉన్నట్లు శ్రీధర్ తెలియజేశారు. అలానే తెలంగాణ ప్రాంతంలో ఎన్నో ప్రభుత్వ భూములు కబ్జా చేసాడని తన పేరిట రిజిస్టర్ కూడా చేయించుకున్నాడని, జ్యోతిష్యం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తు, కులాల మధ్య కొట్లాటలు పెట్టి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వేణుస్వామిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

బ్రాహ్మణ కులంలో ఉన్న వివిధ శాఖల సంఘ నాయకులైన జాతీయ వేదస్మార్త ఆగమ సంఘం కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ.. తమ వైదిక శాఖలో ఎవరితో బంధుత్వం కూడా లేదని తాము ఇటువంటి వామాచార పద్ధతులకు వ్యతిరేకమన్నారు. ప్రస్తుతం సమాజంలో అవి నిరుపయోగమైనవని ఎప్పటికైనా సరే వేణు స్వామి జ్యోతిష్యం పేరుతో తన మోసాలను కట్టి పెట్టాలని శాస్త్రి తెలియజేశారు. వైఖానస శాఖకు చెందిన రాష్ట్ర నాయకులు వేదాంతం వెంకట హరనాథ్ మాట్లాడుతూ.. విష్ణు స్వరూప నుంచి తమ శాఖ ఉద్భవించిందని అటువంటి శాఖలో జన్మించిన తాము వేణుస్వామి చేసే చండాలమైన పనులన్నిటిని ఖండిస్తున్నామని అన్నారు. ఆరువేల నియోగుల శాఖ అధ్యక్షులు వడ్లమూడి రాజా మాట్లాడుతూ.. అసలు అతను తమ శాఖకు సంబంధించిన వాడు కాదని అతను బ్రాహ్మణుడే కాదని, బ్రాహ్మణ వేషధారణతో ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. కరణాల శాఖకు సంబంధించి కస్తూరి మాట్లాడుతూ... అసలే అంతంతమాత్రంగా ఉన్న బ్రాహ్మణ జాతిని సమూలంగా నాశనం చేసేందుకు వేణుస్వామి కంకణం కట్టుకున్నాడని దానిలో భాగంగానే ఇటువంటి విపరీత కార్యక్రమాలు చేస్తున్నాడని అన్నారు. కోట్ల రూపాయల ధనాన్ని దోచుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రీయ శివార్చక సంఘ నాయకులు ప్రత్తిపాటి అనిల్ మాట్లాడుతూ... భారతదేశంలో ఉన్న సనాతన ధర్మాన్ని ఇతను చేష్టల ద్వారా నష్టపరుస్తున్నాడని ఇతనిపైన తక్షణమే క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలానే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అర్చక పౌరోహిత్యంలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన చాత్తాద శ్రీవైష్ణవ కులానికి చెందిన ఉమ్మడి రాష్ట్ర సలహాదారు వేల్పూరి ప్రసన్న అంజనేయులు మాట్లాడుతూ... వేణు స్వామి తమ కులానికి చెందిన వ్యక్తిగా గతంలో బ్రాహ్మణ సంఘ నాయకులు పేర్కొన్నారని అయితే తమ సంఘ నాయకులు విచారించగా అతని ఇరుతెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా కూడా తమతో బంధుత్వం కూడా లేదని తమ కులస్తుడు కాదని అన్నారు. తమ సాంప్రదాయాలకు వ్యతిరేకమైన వామాచారా పూజలను నిర్వహించమని అటువంటిది స్వామి జ్యోతిష్యం పేరుతో, ప్రజలను మోసం చేస్తూ లక్షలాది డబ్బులతో విలాస జీవితాన్ని గడుపుతున్నాడని అన్నారు. అటువంటి వ్యక్తి తమ కులంలో ఉంటే ఈపాటికి తామే పోలీస్ కేసులు పెట్టేవారమని అంజనేయులు తెలియజేశారు. శ్రీ వైష్ణవ సంఘ నాయకులు కిడాంబి శ్రీనివాసాచారి మాట్లాడుతూ... తమ శాఖలో కుల భ్రష్టత్వం పట్టిన వ్యక్తులకు అసలు విలువ, మద్దతు ఉండదని, తప్పుడు పనులు చేస్తూ జ్యోతిష్యం పేరుతో సమాజాన్ని మోసం చేస్తున్న వేణు స్వామి శ్రీ వైష్ణవ శాఖకు సంబంధించిన వ్యక్తిగా తనకు తానుగా కనుక ప్రకటిస్తే తాము అతనిని తమ శాఖ నుండి బహిష్కరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి, వడ్లమాను ప్రసాదు, వంగవీటి చైతన్య , చిలుమూరు ఫణి, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ రామరెడ్డి నగర్ మెయిన్ రోడ్డు నందు కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గళ్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... శ్రీ కృష్ణుని పుట్టిన రోజు హిందూవులందరికి అతి ప్రాముఖ్యమైన రోజు అన్నారు. అయన సూచించిన భగవద్గీత సమాజానికి మార్గదర్శనమన్నారు. కృష్ణాష్టమి అంటే ప్రతి ఇంట పండుగ ఉంటుందని, చిన్నారుల శ్రీ కృష్ణుని, గొల్లబామ, వేశాధారణతో తల్లితండ్రులు ఎంతో సంబరపడతారన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నిబోయిన సాంబశివరావు, సుభాని, అడపా మాణిక్యాలరావు, గాలం వెంకటేశ్వర్లు, అడకా శ్రీను, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లపై అక్కసు

- కుక్క తోక వంకర చందన వైసీపీ సోషల్ మీడియా
- నాడు-నేడు ఫేక్ ప్రచారాన్నే నమ్ముకున్న జగన్ అండ్ కో
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం

గుంటూరు (చైతన్యరథం): చెప్పిన అబద్ధాన్నే పదేపదే చెప్పడం... అసత్యాన్ని నిజం చేయాలని చూడటం... తన అవలక్షణాలను ఇతరులకు ఆపాదించడం జగన్మోహన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టలేని వారు... కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లపై సోషల్ మీడియా ద్వారా అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తణుకు అన్న క్యాంటీన్‌లో ప్లేట్ల అంశంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారన్ని మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ ఖండించారు. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు పడేసింది వైసీపీ మూకలేనని, విషప్రచారం చేసేందుకే సైకో బ్యాచ్ ఈ పనిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతులు కడిగే స్థలంలో వైసీపీ మూకలు అన్నం ప్లేట్లు వేసి వీడియో తీశారన్నారు. సింక్‌లో ఉన్న ప్లేట్లు తీస్తుంటే.. వాటిపై దుష్ప్రచారం చేస్తున్నారని, శుభ్రం చేయని ప్లేట్లను వాడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేయడం దారుణమన్నారు. తణుకు ఘటనపై ప్రభుత్వం వాయు వేగంతో స్పందించి అక్కడి పరిస్థితి గురించి విచారిస్తే ఇదంతా వైసీపీ మూకలు చేసిన ఫేక్ ప్రచారమని తేలిందన్నారు. రుచికి శుచికి మారుపేరుగా నిలిచే హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లకు భోజనం సరఫరా అవుతుందని రాజకీయంగా ఎవరెన్ని కామెంట్లు చేసినా... పట్టణాల్లోని పేద, దిగువ మధ్యతరగతి వారి ఆకలిబాధను అన్న క్యాంటీన్లు తీరుస్తున్నాయని అందులో ఎలాంటి సందేహాలు లేవన్నారు. పేదలకు కడుపు నిండా భోజనం పెట్టి... వారికి ఆహార భద్రత కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో అతి తక్కువ ఖర్చు రూ.15కే మూడు పూటలా అన్నం, అల్పాహారం అందించేందుకు వీలుగా అన్న క్యాంటీన్ల పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. పేదవాడి ఆకలి దప్పికలుపై సైతం రాజకీయం చేస్తున్న వైసీపీ రాబోయే రోజుల్లో మట్టిగొట్టుకుపోవడం ఖాయమని మోహనకృష్ణ ధ్వజమెత్తారు.



## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

మడకశిర (చైతన్యరథం): మడకశిర మండలం అచ్చంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రామంజప్ప, రామకృష్ణ, నాగరాజు, బొజ్జప్ప, మంజునాథ్, అశ్వత్తప్ప, సురేష్ బాబు, ఎస్ మంజునాథ్, మడకశిర నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గుందుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలో చేరారు వారికి పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగనాథ్, సురేష్ కాంతప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ పిలుపు

విజయవాడ (చైతన్యరథం): యువగళం పాదయాత్ర మొదలు, గత ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం సాధించే వరకు... అనేక విధాలుగా పార్టీకి, నారా లోకేష్‌కు అండగా నిలిచిన కార్యకర్తల ఋణం ఏమిచ్చినా తీర్చుకోలేనిది అని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. టీడీపీ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేసిన వారిని పార్టీ అధిష్టానం గుర్తించి ఇస్తున్న ప్రశంసా పత్రాలను మంగళవారం విజయవాడలో నెట్టెం రఘురామ్ విజేతలకు అందజేశారు. విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి చెందిన ఈరపనేని హనుమంతరావు, కుప్పిలి నాగబాబు, కొండెబోయిన శ్రవంతి, నెలకుర్తి వెంకటరావు, గౌరీ శంకర్ రెడ్డిలకు మంత్రి నారా లోకేష్ సంతకం చేసిన పత్రాలను రఘురామ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాటి వైసీపీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా కార్యకర్తలను కట్టడి చేయాలని చూసినా... చివరకు కేసులు పెట్టినా లెక్కచేయకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లిన వారి స్ఫూర్తి పార్టీకి ఆదర్శమన్నారు. తనను ఓడించారన్న కక్షతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయడానికి జగన్ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయడంలో టీడీపీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యకర్తల కష్టాన్ని, నిబద్ధతను పార్టీ ఎప్పుడూ గుర్తించుకుని వారికి తగిన స్థానాన్ని కల్పిస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా రఘురామ్ వెల్లడించారు.



